www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 2 మే 2025
5
ఏలూరు

నేడు మన్యం బంద్‌ను జయప్రదం చేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ ఈ నెల రెండో తేదీ శుక్రవారం జరగనే మన్యం బంద్‌ను జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం దుర్గారావు ఒక ప్రకటనలో కోరారు. జిఒ నెం.3 రద్దు కావడంతో గిరిజన ప్రాంతంలోని నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని, వెంటనే జిఒ నెం.3ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇటీవల విడుదలైన మెగా డిఎస్‌సిలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా 1034 పోస్టులు కేటాయించగా గిరిజన ప్రాంతానికి 32 పోస్టులే కేటాయించడం వల్ల గిరిజన యువతకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. గిరిజన ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే మన్యం బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పింఛన్లు.. లంచాలు..!

- విభిన్న ప్రతిభావంతుల పింఛన్ల వెరిఫికేషన్‌లో భారీ దోపిడీ
- రూ.3 వేల నుంచి రూ.8 వేల వరకూ వసూలు
- మీకు అనుకూలమైన పర్సంటేజ్ వేస్తామంటూ మాయమాటలు
- భీమడోలు హాస్పటల్ వెరిఫికేషన్‌లో యథేచ్ఛగా లంచాల పర్వం
- మిగిలిన హాస్పటల్స్‌లోనూ విచారణ చేస్తే వెలుగులోకి మరిన్ని అంశాలు
- రెండు జిల్లాల్లో 60 వేల వరకూ విభిన్న ప్రతిభావంతుల పింఛన్లు

ఏలూరులో పింఛన్ల పరిశీలన (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

విభిన్న ప్రతిభావంతుల (వికలాంగుల) పింఛన్ల వెరిఫికేషన్ కొంతమంది వైద్యులు డబ్బులు దండుకునేందుకు వరంగా మారింది. 'మళ్లీ మీకు పింఛన్ రావాలంటే అడిగినంత లంచం ఇచ్చుకోవాలి' అంటూ హుకుం జారీ చేసి మరీ వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. భీమడోలు ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న పింఛన్ల వెరిఫికేషన్‌లో పెద్దఎత్తున లంచాల పర్వం సాగుతున్నట్లు పింఛన్‌దారులు ఘొల్లుమంటున్నారు. పింఛన్ల వెరిఫికేషన్ జరుగుతున్న మిగిలిన హాస్పటల్స్‌లో పరిస్థితి ఏమిటో ఉన్నతాధికారులు విచారణ చేస్తే నిజాలు నిగ్గు తేలనున్నాయి. ఏలూరు జిల్లాలో 2,59,685 పింఛన్లను లబ్ధిదారులకు ప్రతినెలా అందిస్తున్నారు. ఇందులో 33,086 విభిన్న ప్రతిభావంతుల పింఛన్లు ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 2.24 లక్షల పింఛన్లు ఉండగా 27 వేలు వరకూ విభిన్న ప్రతిభావంతుల పింఛన్లను అందిస్తున్నారు. రెండు జిల్లాల్లో దాదాపు 40 వేల విభిన్న ప్రతిభావంతుల పింఛన్లు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో విభిన్న ప్రతిభావంతుల పింఛన్ల జారీకి సంబంధించి అవకతవకలు జరిగాయని కూటమి ప్రభుత్వం భావించి విచారణ ప్రారంభించింది. దీంతో విభిన్న ప్రతిభావంతుల పింఛన్‌దారులను వెరిఫికేషన్ చేసి మరోసారి సర్టిఫికెట్ల జారీకి ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఏలూరు జిల్లాలో ఏలూరు సర్వజన ఆసుపత్రి, నూజివీడు, కైకలూరు, జంగారెడ్డిగూడెం, భీమడోలు ప్రభుత్వాసుపత్రుల్లో పింఛన్ల వెరిఫికేషన్ సాగుతోంది. ప్రతి వారం బుధ, గురు, శుక్రవారాల్లో ఈ వెరిఫికేషన్ ప్రక్రియ సాగుతోంది. రోజుకు 60 పింఛన్లను వెరిఫికేషన్ చేసేలా ఏర్పాట్లు చేశారు. వెరిఫికేషన్ పింఛన్లకు సంబంధించిన జాబితా డిఆర్‌డిఎ నుంచి ఎంపిడిఒకు చేరుతోంది. స్లాట్ తేదీని బట్టి జాబితాలోని పింఛన్‌దారులను అక్కడి అధికారులు పంపిస్తారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి, నూజివీడులో చెవి, మానసిక ఇతర సమస్యలతో ఉన్న పింఛన్‌దారులను పరిశీలిస్తుండగా, భీమడోలు, కైకలూరు, జంగారెడ్డిగూడెం ఆసుపత్రుల్లో ఎముకల (ఆర్థోపెడిక్) సమస్యలతో పింఛన్ అందుకుంటున్న వారిని వెరిఫికేషన్ చేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురం, భీమవరం ఆసుపత్రుల్లో విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన పింఛన్ల వెరిఫికేషన్ సాగుతోంది.

భీమడోలు ఆసుపత్రి పింఛన్ల వెరిఫికేషన్‌లో లంచాల పర్వం

విభిన్న ప్రతిభావంతుల పింఛన్ల వెరిఫికేషన్‌కు సంబంధించి ప్రతి ఆసుపత్రిలోనూ స్థానిక డాక్టర్లను కాకుండా వేరే ప్రాంతాల్లో పని చేసే డాక్టర్లను నియమించారు. భీమడోలులోనూ అదేవిధంగా నియమించారు. ఇక్కడకు వెరిఫికేషన్‌కు వస్తున్న విభిన్న ప్రతిభావంతుల పింఛన్‌దారుల నుంచి వెరిఫికేషన్ ప్రక్రియ చేసే డాక్టర్లు, అక్కడ సిబ్బంది పెద్దఎత్తున లంచాలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉంగుటూరు మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి రూ.ఐదు వేలు వసూలు చేసినట్లు బయటికి పొక్కడంతో అసలు విషయం బయటపడింది. సొమ్ములిస్తే మీకు పింఛన్ వచ్చే విధంగా పర్సంటేజ్ వేస్తాం.. లేదంటే అంతే అన్నట్లు వెరిఫికేషన్‌కు వచ్చే పింఛన్‌దారులను బెదిరించి, భయపెట్టి ప్రతిఒక్కరి నుంచి వసూళ్ల పర్వం సాగిస్తున్నట్లు చెబుతున్నారు. అమాయకత్వంతో అంతా సొమ్ము చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. లబ్ధిదారుల స్థోమతను బట్టి రూ.3 వేల నుంచి రూ.ఎనిమిది వేల వరకూ సొమ్ము వసూలు చేస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. కొంతమంది సొమ్ము లేకపోవడంతో ఇంటికి ఫోన్ చేసి అప్పు తెచ్చి మరీ చెల్లిస్తున్నారని తెలుస్తోంది. కొంతమంది ఫోన్ ద్వారా సైతం డబ్బులు చెల్లించినట్లు సమాచారం. వారంలో మూడు రోజులు వెరిఫికేషన్ ప్రక్రియ సాగుతోంది. రోజుకు 60 మంది పింఛన్‌దారులను వెరిఫికేషన్ చేస్తున్నారు. ఒక్కో పింఛన్‌దారు నుంచి రూ.మూడు వేలు వసూలు చేసినా రోజుకు దాదాపు రూ.రెండు లక్షలకు వరకూ ఉంటుంది. ఇక ఐదు వేలు, ఎనిమిది వేలు వసూలు చేస్తే భారీగా దోపిడీ జరుగుతున్నట్లే. బయటికి చెబితే తమ పింఛన్ ఆగిపోతుందేమోననే భయంతో ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఉంది. దీనిపై ఉన్నతాదికారులు పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని పింఛన్‌దారులు కోరుతున్నారు. మిగిలిన ఆసుపత్రుల్లో జరుగుతున్న వెరిఫికేషన్‌పైనా జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేయిస్తే మరిన్ని విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

డాక్టర్ కె. పాల్ సతీష్‌కుమార్, డిసిహెచ్‌ఎస్

విభిన్న ప్రతిభావంతుల పింఛన్ల వెరిఫికేషన్‌లో డబ్బులు వసూలు చేసిన వారిపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. ఇప్పటి వరకూ నా దృష్టికి రాలేదు. ఫిర్యాదు చేయడానికి ఎటువంటి భయమూ అక్కర్లేదు. ఫిర్యాదుదారుల పేర్లు బయటికి రాకుండా గోప్యంగా ఉంచుతాం.

కార్మిక చట్టాలను రద్దు చేసే హక్కు మోడీకి లేదు

ర్యాలీలు, సభలతో గర్జించిన కార్మికులు.. వాడవాడలా ఘనంగా మేడే సంబరాలు

మా చట్టాలు మార్చి హక్కులు కాలరాస్తే సహించేది లేదు.. అంతా చేయి చేయి కలిపి పోరాడుతాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి చట్టాలను, హక్కులను పరిరక్షించుకుంటాం అంటూ కార్మికులు మేడే సందర్భంగా కదంతొక్కారు. మేడే సంబరాలు జిల్లాలోని పట్టణాలు, గ్రామాలతోపాటు కార్మికవాడల్లో పెద్దఎత్తున సాగాయి. ర్యాలీలు, సభలు నిర్వహించి పాలకుల విధానాలపై సమర శంఖారావం పూరించారు

..వివరాలు 6లో

ఏలూరులో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కార్మిక వర్గం ప్రాణాలు అర్పించి, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసే హక్కు మోడీకి ఎక్కడిదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ ప్రశ్నించారు. మేడే సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ ఆఫీసు వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ స్వాతంత్రానికి పూర్వమే బ్రిటీష్ పాలకులతో పోరాడి కార్మిక చట్టాలు సాధించుకున్న చరిత్ర మన దేశ కార్మిక వర్గానికి ఉందన్నారు. అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసే హక్కు మోడీ ప్రభుత్వానికి ఎవరిచ్చారని నిలదీశారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్‌లు ఉపసంహరించుకోవాలని, కార్మిక చట్టాలు రద్దు చేసే ఆలోచన విరమించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సైన్యంలో కూడా కాంట్రాక్ట్ విధానం ప్రవేశం పెట్టడం వల్ల సరిహద్దుల్లో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని చూస్తోందని, ఎనిమిది గంటల పని వేళలను కాపాడుకునేందుకు కార్మికవర్గం మేడే సందర్భంగా ప్రతినబునాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు విధానంలో పని చేసే ఆప్కాస్ ఉద్యోగులకు ఎంతోకొంత ఉన్న అవకాశాలను రద్దు చేయాలనుకోవడం రాష్ట్ర ప్రభుత్వ తిరోగమన చర్యగా విమర్శించారు. తక్షణమే ఆప్కాస్ రద్దు ఆలోచన విరమించుకోవాలని, మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సభకు సిఐటియు నగర అధ్యక్షులు వివిఎన్.ప్రసాద్ అధ్యక్షత వహించారు. వక్తలను నగర కార్యదర్శి వైఎస్.కనకారావు వేదికపైకి ఆహ్వానించారు. సభలో గొట్టాపు రవికిషోర్, ఎర్ర రాంబాబు, టి.రజిని, జి.లోకేశ్వరి, భవాని, టిపిఆర్.దొర, జాన్‌బాబు, జె.గోపీ, ఇస్సాక్, పి.రవికుమార్, హైమావతి, దేవి, నవతి కోటేశ్వరరావు, మొహిద్దీన్, టికె.రావు, సురేష్ తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి చందన బ్రదర్స్ సెంటర్, బిర్లాభవన్ సెంటర్, పాత బస్టాండ్ వంతెన మీదుగా మున్సిపల్ ఆఫీసు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వందలాది మంది కార్మికులు, స్కీమ్ వర్కర్లు, మున్సిపల్, ఆటో, భవననిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భీమడోలులో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు

నగరంలో పెద్దసంఖ్యలో పతాకావిష్కరణలు, ప్రదర్శనలు

మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో నగరంలో అనేకచోట్ల సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. మున్సిపల్ సర్కిల్స్, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, సెంటర్లు, ఆటోస్టాండ్‌లు, హమాలీ కార్మికుల సెంటర్లు తదితర ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో జెండాలు ఆవిష్కరించారు.

భీమడోలు: లేబర్ కోడ్ రద్దు, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని, దీనిలో కార్మికులు, కర్షకులంతా భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు కోరారు. భీమడోలు మండలవ్యాప్తంగా గురువారం మేడే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఐదు గ్రామాల్లోని ఎనిమిది సెంటర్లలో సిఐటియు జెండాను ఎగరవేశారు. భీమడోలు జంక్షన్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, సిఐటియు కార్యాలయం వద్ద మండల కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు, పూళ్ల రైస్‌మిల్లు వద్ద సిఐటియు సీనియర్ నాయకులు బెండి శ్రీనివాస్, పాతూరు సివిల్ సప్లయిస్ గోదాముల వద్ద యూనియన్ నాయకులు త్రిమూర్తులు, ఆగడాలలంకలో అంగన్వాడీ యూనియన్ నేత, భీమడోలు రైస్‌మిల్లు వద్ద ఎం.పానకాలు, తిరుమల డెయిరీ వద్ద యూనియన్ నాయకులు రాఘవ జెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో కె.స్వర్ణకుమారి, శ్రీనివాస్, జి.మోహన్, భారతి, నయోమి పాల్గొన్నారు.

కార్మిక, కర్షక హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

కార్మికుల, కర్షకుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. గురువారం మేడే సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద మేడే కార్యక్రమం నిర్వహించారు. దీనికి మండల కార్యదర్శి ఎంజీవరత్నం అధ్యక్షత వహించగా ముందుగా పార్టీ పతాకాన్ని రవి ఆవిష్కరించారు. అనంతరం కార్మికుల ఆధ్వర్యంలో పాత పంచాయతీ ఆఫీస్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రవి మాట్లాడుతూ ఇటీవల దిగ్గజ కంపెనీల అధిపతులు కార్మికులను చులకన చేస్తూ 15 గంటలు పని చేయాలని చెబుతుండటం దారుణమన్నారు. దానిలో భాగంగానే మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తెరపైకి తీసుకొస్తుందని విమర్శించారు. కోడ్‌ల వల్ల ఉన్న కార్మికులు ఉన్న హక్కులన్నీ కోల్పోతారని, యజమానులకు రక్షణ పెరుగుతుందని అన్నారు. తక్షణమే ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని, కూటమి పేరుతో మద్దతిస్తున్న రాష్ట్ర అధికార పార్టీలు ప్రజల పక్షాన నిలవాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ కన్వీనర్ పసల సూర్యారావు, నేతలు జి.సూర్యకిరణ్, జె.సూర్యచంద్ర, వామిశెట్టి నరసరావు, ఎస్‌కె.మాబుసుభాని, నాయుడు వెంకన్న, బర్రె బాలరాజు, వంగా గోపీ, రేలంగి నాగరాజు, ఎం.అశోక్‌కుమార్, ఆర్.రామచంద్రరావు, యు. సత్యనారాయణ, కె.సుబ్బారావు, కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి. నినదిస్తున్న నేతలు, కార్యకర్తలు

ఏలూరు అర్బన్: రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, లౌకికవాదాన్ని రక్షించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం (ఉద్దరాజు రామం భవనం)పై ఆ పార్టీ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు పెట్రేగిపోతున్నాయని, ప్రజలను మతం పేరుతో విడదీసి మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని అన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. మేడే స్ఫూర్తితో ఈ ప్రమాదకర విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏసుబాబు, ఎం.సత్యం, శ్రీనివాస్, రాంబాంబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయం ముందు జిల్లా కేంద్రం శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ జెండా ఎగురవేశారు.

ఏలూరులో సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న డిఎన్‌విడి.ప్రసాద్

అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గం

- ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు
- జెడ్‌పి చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ
- ఉమ్మడి పశ్చిమగోదావరి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ

విద్యార్థినికి పురస్కారం అందిస్తున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ పద్మశ్రీ, విద్యాశాఖాధికారులు

ప్రజాశక్తి - ఏలూరు

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడం మంచి శుభపరిణామం అని జెడ్‌పి ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ అన్నారు. జెడ్‌పి మినీ సమావేశ మందిరంలో 2024-25వ సంవత్సరం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో జెడ్‌పి పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు గురువారం నిర్వహించిన ప్రతిభా పురస్కాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మాత్రమే ఉంటారని, నిర్ణీత విద్యార్హతలతోపాటు పోటీ పరీక్షల్లో అర్హత సాధిస్తేనే ఉపాధ్యాయులుగా పాఠశాలల్లో నియమిస్తారనే విషయం గమనంలో ఉంచుకోవాలన్నారు. తాము చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ఇన్ని సౌకర్యాలు అప్పుడు లేవని అన్నారు. గత సంవత్సరం పదో తరగతి విద్యార్థులకు విజయ కేతనం స్టడీ మెటీరియల్ మూడు నెలల ముందుగా మాత్రమే ఇచ్చామన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ఆగస్టు లేదా సెప్టెంబరు నెలల్లో ఆ స్టడీ మెటీరియల్ తప్పక అందిస్తామని తెలిపారు. ఏలూరు జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, పశ్చిమగోదావరి జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తూర్పుగోదావరి జిల్లాలో ప్రథమ పురస్కారాలు ఆరుగురికి అందించారు. ఏలూరు జిల్లా పెదపాడు విద్యార్థిని కలిపిండి నీహారిక, పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు విద్యార్థిని కొల్లి శానవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యతోపాటు ఎన్నో అవకాశాలు కల్పించిందన్నారు. విజయకేతనం స్టడీ మెటీరియల్ విజయానికి ఒక దిక్సూచి అయిందని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి రాష్ట్రానికి, దేశానికి మంచి సేవలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ కె.భీమేశ్వరరావు, డిఇఒలు ఎం.వెంకట లక్ష్మమ్మ, ఇ.నారాయణ, డిసిఇబి కార్యదర్శి ఎ.సర్వేశ్వరరావు, డివైఇఒ ఎన్.రవీంద్రభారతి, ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, జెడ్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిలబడి హెల్తాఫీసర్ల నిరసన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

నిరసన చేపడుతున్న హెల్త్ ఆఫీసర్లు

తమకు రావాల్సిన ఎనిమిది నెలల పెండింగ్ ఇన్సెంటివ్‌లతోపాటు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్/కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగవ రోజు కలెక్టరేట్ వద్ద కొనసాగింది. గురువారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఏలూరు కలెక్టరేట్ వద్ద ఒంటి కాలిపై నిలబడి వినూత్నంగా తమ నిరసన తెలియజేశారు. తన సమస్యలు పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు సొంగా సిద్దయ్య, జిల్లా కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ 2018లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా విధుల్లో చేరిన తాము జిల్లా వ్యాప్తంగా 481 మంది పనిచేస్తున్నామని, తమకు రూ.25 వేల జీతంతో పాటు రూ.15 వేల పని ఆధారంగా ఇన్సెంటివ్‌లు ఇస్తున్నారన్నారు. అయితే గత ఎనిమిది నెలలుగా ఇన్సెంటివ్ నిలుపుదల చేశారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని, నిలుపుదల చేసిన పిఎఫ్‌ను పునరుద్ధరించాలని, క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే నిర్దిష్టమైన జాబ్‌చార్ట్ అందించాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. కె.ప్రసన్న, కరుణ, రేష్మ, వెంకటకృష్ణ, రమేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా 'లైట్స్ ఆఫ్'

లైట్స్ ఆపి నిరసన తెలుపుతున్న ముస్లింలు

చింతలపూడి : వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా ప్రవేశ పెట్టడం జరిగిందని, వక్ఫ్ బోర్డు ఆస్తులపై అజమాయిషీ ముస్లింలకే ఉండాలని జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్ అన్నారు. చింతలపూడిలో కేంద్రం ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం రాత్రి 9 గంటల నుంచి 9.15 నిమిషాల వరకు చింతలపూడి పట్టణంలోని మసీదులు, ఇళ్లల్లో ముస్లిం, మైనారిటీలు స్వచ్ఛందంగా తమ లైట్‌లను ఆపి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్, జమాత్ ఇస్లామీ హింద్ పెద్దలు ఎండీ అక్బర్ అలి మాట్లాడుతూ వక్ఫ్ అంటే అల్లాహ్‌కు దానం చేయడం అని, పూర్వీకులు తమ ఆస్తులను అల్లాహ్‌కు దానం చేసి ముస్లింల సంక్షేమం కోసం వినియోగించేలా, వాటి సంరక్షణ కోసం వక్ఫ్ బోర్డు ఏర్పాటైందన్నారు. వాటి సంరక్షణ బాధ్యత ముస్లింలకే ఉండాలన్నారు. ఐవైఎం అధ్యక్షుడు రఫీ, సయ్యద్ రజాక్, షబ్బీర్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి



పింఛన్ అందజేస్తున్న కలెక్టర్, ప్రత్యేకాధికారి

దెందులూరు : ప్రభుత్వం అందిస్తు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఆమ్రపాలి పేర్కొన్నారు. గురువారం పెదపాడు మండలం వట్లూరులో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్, కలెక్టర్ కె.వెట్రిసెల్విలతో కలిసి గ్రామంలో పర్యటించి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. పింఛనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి వివరించారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మే మాసపు పింఛన్లు అందించే క్రమంలో జిల్లాలో ఉన్న 2,59,685 మంది పింఛనుదారులకు ప్రభుత్వం రూ.112.98 కోట్లు విడుదల చేసిందన్నారు. గురువారం మధ్యాహ్నం నాటికే 2,21,148 మంది పింఛనుదారులకు రూ.95.99 కోట్లు(85శాతం) పంపిణీ చేయడం జరిగిందన్నారు. 5,292 మంది సిబ్బంది ఉదయం 7 గంటల నుంచే పింఛన్ల పంపిణీ చేపట్టారన్నారు. మే 1వ తేదీన పింఛన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి మే 2వ తేదీ శుక్రవారం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కీర్తిశేషులు ఎన్‌టిఆర్ హయాంలో రూ.35తో మొదలైన పింఛన్లు ఈనాడు రూ.4 వేలకు చేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న రూ.4 వేల పింఛన్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు హయాంలో రూ.2,840కు పెరిగిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన పింఛన్లతో సహా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం 26 రోజుల్లో బకాయిలతో సహా పింఛన్ అందించడం జరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యతకు ఇది మచ్చుతునక అన్నారు. గ్రామంలో పక్షవాతంతో మంచం పట్టిన వృద్ధుని పరామర్శించే సమయంలో ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ చూసి కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ సందర్భంగా అతనికి ధైర్యానిస్తూ ఇప్పుడే ప్రత్యేక అధికారి వారు ప్రస్తుత పెన్షన్‌ను రూ.15 వేలకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. వీరి వెంట డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు, ఎఎంసి ఛైర్మన్ గారపాటి రామసీత, తహశీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపిడిఒ అమీల్ జమ, స్థానిక నాయకులు ఉన్నారు.

ఏలూరు సిటీ : అర్హతే ప్రామాణికంగా పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు 34వ డివిజన్‌లో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గురువారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్‌ఎ చంటి భర్త చనిపోయిన మహిళలకు మంజూరైన పెన్షన్ సొమ్ములను అందించి వారిలో భరోసా నింపారు. అలాగే వృద్ధులు, వికలాంగులకు కూడా పెన్షన్ సొమ్ములను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాధినేతలు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తూ వస్తున్నారన్నారు. ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఎస్‌ఎంఆర్ పెదబాబు పాల్గొన్నారు.

మార్జిన్‌లో మట్టి

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - ఉంగుటూరు

జాతీయ రహదారి బాదంపూడి వై.జంక్షన్ నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళ్లే మలుపు వద్ద రోడ్డు మార్జిన్లో మట్టితో చదును చేశారు. తాడేపల్లిగూడెం నుంచి ద్వారకాతిరుమల వెళ్తున్న ఆర్‌టిసి బస్సును సిమెంట్ లారీ ఏప్రిల్ 29న ఢీకొన్న సంగతి తెలిసిందే. దీనిపై ప్రజాశక్తిలో వచ్చిన కథనంపై అధికారులు స్పందించి రోడ్డు మార్జిన్‌లో మట్టి పోసి ఎత్తు చేశారు. ప్రస్తుతానికి ఈ చర్యలతో ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని, అయితే వర్షం వస్తే మళ్లీ మట్టి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని వాహనదారులు వాపోతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డు మార్జిన్‌లో పోసిన మట్టి

వాటర్ ట్యాంకర్ అందజేత

ముసునూరు : గ్రామానికి ఎంతోకొంత సహాయం చేయాలనే ఉద్దేశంతో గురువారం మండలంలోని రమణక్కపేట గ్రామంలో యలబాక సత్యనారాయణ, లక్ష్మీ నరసమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు కుటుంబ సమేతంగా గ్రామ ప్రజలకు వాటర్ ట్యాంకర్‌ను అందించారు. టిడిపి గ్రామ అధ్యక్షులు రంగు ఆంజనేయులు, సెక్రెటరీ ఉప్పే సత్యనారాయణ, యూనిట్ ఇన్‌ఛార్జ్ రంగు శ్రీనివాస్, ఆముదాల ఇస్సాకు, జనసేన కమిటీ సభ్యులు పాశం నాగబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ ట్యాంకర్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత : ఎంఎల్ఎ

చింతలపూడి : ప్రజలకు సంక్షేమ పథకాలను అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని చింతలపూడి నియోజకవర్గం ఎంఎల్ఎ సొంగా రోషన్ కుమార్ అన్నారు. మండలంలోని కనిపెడ గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ అందజేశారు. ఎంఎల్ఎ సర్పంచికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటవ తేదీన వృద్ధాప్య, వితంతు, వికలాంగ ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను అందజేసే వారి మోహంలో చిరునవ్వు చిందేలా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొర్రంపాలెంలో ఉపాధి పనులు కల్పించాలి

టి.నరసాపురం : మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గుండె పాండురంగ గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులు జరగి దాదాపుగా 8 నెలలు కావస్తుందన్నారు. పనులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్, మే నెల్లో ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతాయని, పనులు కల్పిస్తామని అధికారులు చెబుతున్నా కానీ ఎలాంటి పరిస్థితులు గ్రామంలో ఎక్కడా కానరావడం లేదని వాపోయారు. ఉపాధి చట్టం ప్రకారం పని అడిగిన వెంటనే పని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. లేని పక్షంలో ఉపాధి కూలీలతో మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు.

రీసర్వే నిలిపివేయాలి

పోలవరం : మండలంలో ఏజెన్సీ గ్రామాలైన ఎల్ఎన్‌డిపేట, నాగాపాలెం రెవెన్యూ పరిధిలో అధికారులు నిర్వహించనున్న రీసర్వేని నిలిపివేయాలని ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏజెన్సీ గిరిజన సంఘం నాయకత్వంలో గిరిజనులు ఐక్యంగా 1994 నుంచి గత ముప్పై ఏళ్లగా సాగు చేస్తున్న భూములను సాగు నమోదు చేసి హక్కులు కల్పించాలని కోరారు. పోలవరం తహశీల్దార్, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒలకు, ఐటిడిఎ పిఒకి, జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రాలు అనేక సార్లు అందించడం జరిగిందని తెలిపారు. భూ వివాదాలు పరిష్కరించి సాగులో ఉన్న వారికే హక్కులు కల్పించాలని ఆ తర్వాత భూముల రీసర్వే చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎపి రైతు కూలీ సంఘం నాయకులు ఎస్‌కె.బాషా, జిల్లా నాయకులు సవలం రాంబాబు, దాది రాముడు, కలుం అబ్బులు పాల్గొన్నారు.

ప్రజల జీవన స్థితిలో మార్పులు తెచ్చేందుకు చర్యలు

ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్

చింతలపూడి : చింతలపూడి ప్రాంతంలో ప్రజల జీవన స్థితిలో మార్పులు తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని చింతలపూడి నియోజకవర్గం ఎంఎల్ఎ సొంగా రోషన్ కుమార్ తెలిపారు. బుధవారం అల్లిపల్లిలో అల్లిపల్లి పుణ్యక్షేత్ర డైరెక్టర్, విచారణ కర్తలు అయిన రెవ.ఫా.మరియజోజి రాయ్ ఆధ్వర్యంలో ఇటాలియన్స్‌తో పలు అంశాలపై చర్చించారు. ముందుగా ఇటీవల కీర్తిశేషులైన క్రైస్తవ మతాధిపతి పోప్ ఫ్రాన్సిస్ వారి చిత్ర పటం వద్ద పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ తరువాత ఇటాలియన్స్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సాంకేతి పరిజ్ఞానం, పెట్టుబడులు తదితర అంశాలపై చర్చించారు. వెనుకబడిన ప్రాంతం చింతలపూడిలో ప్రజల ఆర్థిక అభివృద్ధికి ఎంఎల్ఎ రోషన్ కుమార్ చేస్తున్న కృషిని ఇటలీ వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జగ్గవరపు ముత్తారెడ్డి, పుణ్యక్షేత్ర కమిటీ ఫాదర్లు పాల్గొన్నారు.

సమ్మర్ స్ప్లాష్ ప్రారంభం

ఏలూరు సిటీ : వేసవి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన సమ్మర్ స్ప్లాష్‌ను ఎంఎల్ఎ బడేటి చంటి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వేసవిలో నగర వాసులు చల్లని వాతావరణంలో సేదతీరే విధంగా సమ్మర్ స్ప్లాష్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో నగర కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, మాజీ ఎఎంసి చైర్మన్ పూజారి నిరంజన్ పాల్గొన్నారు.

పది ఉత్తీర్ణులకు మానవత సత్కారం

భీమడోలు : స్వచ్ఛంద సంస్థ మానవత విద్యావ్యాప్తికి, ప్రతిభగల పేద విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు, వారి విద్యాభ్యాసం కొనసాగే విధంగా సహకరించటం అభినందనీయమని, టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అన్నారు. సంస్థ భీమడోలు శాఖ అధ్యక్షులు గుడివాడ సీతారామాంజనేయులు(బాబ్జి) అధ్యక్షతన భీమడోలులోని సంస్థ కార్యాలయంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మానవత రీజియన్ డైరెక్టరీ, ఆవిష్కరణ, పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని వివిధ ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు పురస్కారం, మెరిట్ సర్టిఫికేట్, మెమెంటో బహుకరణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి అదనంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం చదువుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ముగ్గురు ప్రతిభ గల పేద విద్యార్థులు ఒక్కొక్కరికి పదివేల వంతున సంస్థ తరపున నగదు సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పలువురు జిల్లా, రీజియన్, శాఖలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : సిఐ

భీమడోలు : స్వచ్ఛంద సంస్థ మానవత భీమడోలు శాఖ కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా భీమడోలు రూపక దేవాలయం వద్ద వేసవిని దృష్టిలో ఉంచుకొని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగతో పాటు తాగునీటిని అందజేసే చలివేంద్రాన్ని ఏర్పాటు చేయుట అభినందనీయమని భీమడోలు సిఐ యుజె.విల్సన్, టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలిపారు. భీమడోలు రూపక దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం మే డే పురస్కరించుకొని రిక్షా కార్మికులకు బియ్యం, నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని శాఖ తరపున చేపట్టారు.

బుట్టాయిగూడెంలో..

కలిదిండిలో..

ఆగిరిపల్లిలో..

ఘనంగా మేడే

కలిదిండిలో బైక్ ర్యాలీ
కుక్కునూరు, ముసునూరులో మజ్జిగ పంపిణీ

కైకలూరులో..

లింగపాలెంలో..


నూజివీడులో..

పెదవేగిలో..

చింతలపూడిలో..

ప్రజాశక్తి - బుట్టాయిగూడెం

మండల కేంద్రంలో సిఐటియు జెండాను సిఐటియు నాయకులు విఎస్.కృపామని పుష్ప ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసి విజ్ఞాన కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.నాగమణి, సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 43 కార్మిక చట్టాలను మార్చాలని చూస్తుందన్నారు. ఈ లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగతాయారు, చోడెం పోసమ్మ, వీరమణి, శ్రీదేవి, దయమణి, శేఖర్, నాగేశ్వరరావు, భీమరాజు, బాబ్జి, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు. **ద్వారకాతిరుమల :** మండలంలోని ద్వారకాతిరుమల సిహెచ్.పోతేపల్లి గోద్రెజ్ ఫ్యాక్టరీ వద్ద గోపాలపురం కోకో కోలా ఫ్యాక్టరీ వద్ద మొద్దుల గూడెం, పంగిడిగూడెం ఎం.నాగులపల్లి, గొల్లగూడెం తదితర గ్రామాల్లో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు సిఐటియు జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి-2 శ్రీవెంకటరావు పాల్గొని మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి ఆదికృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బండారు శివాజీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మానుకొండ వీర్రాజు, యువజన సంఘం నాయకులు గోలుకొండ నాగరాజు, సిఐటియు నాయకులు మధు వెంకన్న, అన్నవరం పాల్గొన్నారు. **పెదవేగి :** మండలంలోని విజయరాయి శాఖ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి జి.దానమ్మ జెండా ఎగరవేశారు. అనంతరం జిల్లా నాయకులు ఎ.శ్యామల రాణి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్.శ్రావణి, బిక్షవు, జాను, కోటేశ్వరరావు, పి.ప్రసాద్, నాగమణి, రాణి పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో మండలంలోని విజయరాయి, పెదవేగి మార్కెట్ యార్డు వద్ద జెండా ఆవిష్కరణలు జరిగాయి. అనంతరం దుర్గారావు సభకు అధ్యక్షత వహించారు. జిల్లా నాయకులు ఎ.శ్యామల రాణి, పి.ప్రసాద్ మాట్లాడారు. ఎస్.శ్రావణి, దానమ్మ, రొక్కల భిక్షువులు, డక్కుపాటి జాను, కోటేశ్వరరావు, నాగమణి, బై.గాని రమేష్, టి.ఆంజనేయులు పాల్గొన్నారు.

లింగపాలెం : మండలంలోని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నేడు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చాలని చూస్తుందని దీనిని కార్మిక వర్గం తిప్పికొట్టాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్‌కె.షరీఫ్, రాంబాబు, మస్తాన్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు బిజెఎన్.కుమారి, ఈశ్వరి, ఆశా వర్కర్స్ నాయకులు మార్తమ్మ, జ్యోతి, నాయకులు దాసు, కిషోర్, నాగేశ్, బాబురావు, జ్యోతి పాల్గొన్నారు.

నిడమర్రు : నిడమర్రులో భువనపల్లి, పెదనింద్రకొలను, అడవికొలను, చానమిల్లి గ్రామాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరించారు. పలు సభలలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు మాట్లాడారు. కార్యక్రమంలో కోన శ్రీనివాసరావు, గవర సత్యనారాయణ, వాళ్ల మోహన, పిల్ల హరికుమారి, సారికలలిత ఉన్నారు.

చింతలపూడి : శీతానగరం గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీ వద్ద మేడే జెండాను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌విఎస్.నారాయణ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో గోద్రేజ్ ఆగ్రోవెట్ పామాయిల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి.బాలకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చింతలపూడి పట్టణం, ప్రగడవరం కార్యాలయం వద్ద, శివాపురం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, మున్సిపల్ ఆఫీస్ వద్ద, పలుచోట్ల జెండా ఆవిష్కరించారు. **జీలుగుమిల్లి :** మండలవ్యాప్తంగా వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయం వద్ద జెండాను సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.కొండలరావు ఆవిష్కరించారు. లక్ష్మీపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రమణ, కుటుంబరావుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, నాయకులు సీతారామయ్య, కారం నాగదుర్గ పాల్గొన్నారు. **జనసేన ఆధ్వర్యాన :** జనసేన ఆధ్వర్యంలో స్థానిక జనసేన స్థూపం వద్ద జనసేన శ్రేణులు మే డే వేడుకలలో భాగంగా జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.రాము, నాయకులు జి.రవికుమార్ పాల్గొన్నారు.

భీమడోలు : పొలసానిపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమాలను సర్పంచి షేక్ రహీమా బేగం హసేన అధ్యక్షతన గురువారం నిర్వహించారు. తొలుత సర్పంచి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించి ప్రారంభించారు. గ్రామ పంచాయతీకి చెందిన సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, కూటమి నాయకులు గంజి సుబ్బారావు, పి.సత్యనారాయణ, ఇతర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

చాట్రాయి : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పుట్టినరోజు, కార్మికుల దినోత్సవం మే డేను మండలంలోని కార్మికులు గురువారం ఘనంగా నిర్వహించారు. చాట్రాయి సెంటర్‌లో సిఐటియు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. వ్యకాస నాయకులు మేడిపల్లి హెూలీ మేరీ మాట్లాడారు. కార్యక్రమంలో తాపీ వర్కర్స్ యూనియన్ సభ్యులు, పెయింటర్స్ యూనియన్ సభ్యులు, ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్.పుల్లమ్మ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

కుక్కునూరు: మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు.

కుక్కునూరులో..

గురువారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జిసిసి హమాలి పాయింట్ నుంచి మెయిన్ సెంటర్ మీదగా విద్యుత్ కార్యాలయం, కిష్టారం మీదగా చర్చి హాస్టల్ వద్దకు ప్రదర్శనగా వెళ్లి జెండా ఆవిష్కరించారు. ప్రజా సంఘాల కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపిడిఒ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మేడే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి రైల్వే గంజి రాజు బహుమతులు అందజేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సిపిఎం మండల కార్యదర్శి భుయ్యాన శ్రీను, సిఐటియు మండల కోశాధికారి బాడీస సుజాత, ఉపాధ్యక్షులు షేక్ వలి పాషా పాల్గొన్నారు. **కొయ్యలగూడెం :** సిఐటియు ఆధ్వర్యంలో కొయ్యలగూడెంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ 8 పంచాయతీలలో 250 మంది కార్మికులతో జెండా ఆవిష్కరించారు. రైస్ వర్కర్స్ యూనియన్, బజారు జట్టు వర్కర్స్ యూనియన్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, స్నేహ వర్కర్స్ యూనియన్, రాజవరం ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

ముసునూరులో..

ఏలూరు సిటీ : స్థానిక మార్కెట్ యార్డ్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయం వద్ద, ఏలూరు వన్ టౌన్ మార్కెట్ సెంటర్‌లోనూ, మెయిన్ బజార్ కన్నయ్య పార్క్, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు, హమాలీ వర్కర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ముసునూరు : ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ మండలంలో 16 గ్రామాల్లో గురువారం మేడే సందర్భంగా మండలంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాసరావు, చెక్కపల్లి గ్రామంలో ఆటో యూనియన్ నాయకులు హెచ్.సుబ్బారావు ఆధ్వర్యంలో 100 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు. సిపిఎం నాయకులు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది పాల్గొన్నారు. **ఏలూరు అర్బన్ :** జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.గోపి ఆధ్వర్యాన త్రిచక్ర, ఛత్రపతి శివాజీ, ఆదర్శ, బిఆర్ అంబేద్కర్, అభయ, గ్రేట్ ఇండియా, కొవ్వలి జై హనుమాన్ ఫ్రెండ్స్, నవోదయ, అమరావతి, ఆశ్రమం ఆటో స్టాండ్లలో సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. చక్రాల అమర్ కుమార్, బొడ్డేపల్లి చంద్రశేఖర్, అడ్డాల నాని, కె.అశోక్, ఎండి భాష, టి.అప్పారావు, ఎం.నరేష్ పాల్గొన్నారు.

స్థానిక పత్తేబాద మరక వారి వీధి సెంటర్‌లో

పోలవరంలో..

ఆంధ్రప్రదేశ్ చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పి.ఆదిశేషు మేడే అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. డివైఎఫ్ఐ ఏలూరు నగర నాయకులు కొల్లి ఈశ్వర్ పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవి.రమణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ నాయకులు ఆర్.నాగరాజు సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఆటో యూనియన్ సెంటర్ వద్ద కార్యక్రమంలో పట్టణ నాయకులు, షేక్ మాబు, వి.గోపి, వి.సత్యన్నారాయణ, బి.యశ్వంత్, వి.శిరోమణి, బి.బాలరాజు, షేక్ అష్రఫ్, జగదాంబ పాల్గొన్నారు.

కైకలూరు : కైకలూరు, ఆటపాక తదితర చోట్ల ఎర్రజెండాలు ఆవిష్కరించారు. ఆటపాక నుంచి కైకలూరు బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కె.సాంబశివరావు, బొక్కా వెంకట్రావు, పి.దివ్య, డి. వెంకట నరసింహారావు పాల్గొన్నారు. **ఆగిరిపల్లి:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి సహా పలు గ్రామాల్లో పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుశలవ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వద్ద, అంబేద్కర్ నగర్, సుందరయ్య నగర్ వద్ద ఎర్రజెండా ఆవిష్కరించారు. కుశలవ జనరల్ కార్యదర్శి కెవికె.ప్రసాద్, సిఐటియు మండల కార్యదర్శి ఆర్.చంటి, సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.శివనాగరాజు, ఎం.నరేష్ పాల్గొన్నారు. **ఉంగుటూరు :** సిఐటియు మండల కార్యదర్శి చీర అప్పారావు ఆధ్వర్యంలో చేబ్రోలు, నారాయణపురం, వెల్లమిల్లి తదితర గ్రామాల్లో జెండా ఎగరవేశారు. నారాయణపురం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి దిడ్ల అలకనంద, సిఐటియు నాయకులు జెండా ఎగరవేశారు. ఇటీవల ప్రమాదంలో గాయపడిన తాపీ మేస్త్రి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఆశీర్వాదం, రాజారావు, అడపా శ్రీను, వినోద్ పాల్గొన్నారు.

మండవల్లి : కార్మికులంతా ఐక్యతతో పోరాడి సాధించుకున్నదే మేడే అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు కోరి విజయలక్ష్మి స్పష్టం చేశారు. స్థానిక సెంటర్లో కార్మికుల జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు, అంగన్వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

టి.నర్సాపురం : మండలంలోని బొర్రంపాలెం, టి.నరసాపురం గ్రామాల్లో సిపిఎం, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు గుడెల్లి వెంకట్రావు సిపిఎం జెండాను ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి మడకం సుధారాణి, సిఐటియు మండల కార్యదర్శి అనుమోలు మురళీ, నాయకులు విజయలక్ష్మి పాల్గొన్నారు. **నూజివీడు టౌన్ :** సిఐటియు ఆధ్వర్యంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు మేడే వేడుకలు నిర్వహించారు. నూజివీడు మండల పరిధిలో 12 రంగాలకు చెందిన కార్మికులు 17 సెంటర్లలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎన్ఆర్.హనుమాన్లు, జి.రాజు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అతిపెద్ద కార్మిక యూనియన్‌గా సిఐటియు ముందడుగు వేయడం కార్మికుల విజయంగా పేర్కొన్నారు. సిఐటియు నాయకులు దేవదాస్, సురేంద్ర, సందీప్, భూషణం పాల్గొన్నారు. ప్రజా పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తోందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. కార్మికులందరికీ 'మే డే' సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. **కలిదిండి :** మేడే సందర్భంగా సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ నుంచి ప్రధాన సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, జెండా ఆవిష్కరించారు. సిపిఎం నాయకులు ఎస్.మహంకాళిరావు, ప్రజాసంఘాల నాయకులు పరసా రాజేష్, జక్కుల మహేష్, చిన్నం శ్రీకాంత్, పోతురాజు బాలాజీ, ఎస్‌కె.అభిదాబేగం, ఆటో, రిక్షా కార్మికులు పాల్గొన్నారు. **పోలవరం:** స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో జెండాను మండల కార్యదర్శి కారం భాస్కర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొరగం భూ చంద్రావు, సముద్రాల సాయికృష్ణ, ఆశాలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 39/2022

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru.
Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy **...Disputant**
And
Sri Danthamalla Varaprasad & others
...Opponents
Opponent No.7:
Smt. Vemuri Vazarakumari,
W/o. Varadaraju, Hindu, Female, Aged 48 Years.
Attender, Indian Bank, Pedapadu, Eluru Dist.

పైన ఉదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటీ బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.

కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,

(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 39/2024

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru.
Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy **...Disputant**
And
Sri Majji Sunil Kumar & another **...Opponent**
Opponent No.1: Sri. Majji Sunil Kumar,
S/o. Satya Raju, Hindu, Male, Aged 38 Years.
RKS Residency 2nd Floor, Flat No. 202 opp.
Zilla Parishad, Near New Bus Stand, N.R.Pet,
Eluru, Eluru Dist.

పైన ఉదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటీ బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.

కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,

(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 44/2022

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru.
Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy **...Disputant**
And
Smt. Budida Jhansi Harika & others
...Opponents
Opponent No.1:
Smt. Budida Jhansi Harika,
W/o. Durgaram, Hindu, Female, Aged 34 Years.
Vidyavikas Back Side, Telecom Nagar, 2nd Road, Satrampadu, Eluru, Eluru Dist.
Opponent No.2:
Sri. Devarapalli Durga Ram,
S/o. Babu Rao, Hindu, Male, Aged 34 Years.
Junior Assistant, Z.P. High School, Monduru, Pedavegi (M), Eluru Dist.
Opponent No.3:
Sri. Devarakonda Venkata Krishna Kishore,
S/o. D. Uma Maheswara Rao, Hindu, Male, Aged 41 Years. Junior Assistant, Horticulture Department, o/o Asst Director of Horticulture Office, Nuzvidu, Eluru Dist.

పైన ఉదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటీ బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.

కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,

(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

కొనసాగిన వేసవి శిక్షణ శిబిరాలు

భీమడోలు : శాఖ గ్రంథాలయాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాల్లో పాల్గొనే విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని భీమడోలు శాఖ గ్రంథాలయ పాలకులు కె.శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ప్రారంభమైన వేసవి శిక్షణా శిబిరాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది. ఇదే క్రమంలో విశ్రాంత, ప్రస్తుత ఉపాధ్యాయులు తమ విలువైన కాలాన్ని విద్యార్థులకు ప్రత్యేకించి వారికి వివిధ అంశాలలో అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థుల ఆసక్తి మేరకు టిఎల్ఎం తరహాలో వివిధ వస్తువుల తయారీకి అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. పలు అంశాల పట్ల వారికి అవగాహన కల్పిస్తున్నారు. భీమడోలు డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు తమ సహచరులతో కలిసి తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులకు మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు.

ఏలూరు సిటీ : ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవివిజ్ఞాన శిక్షణ తరగతులు(సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమాలు) నాల్గవరోజు సందర్భంగా విద్యార్థులు శిక్షణ తరగతులకు చాలా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్.శేఖర్ బాబు శిక్షణ తరగతులలో పాల్గొని కార్యక్రమాలను పరిశీలించారు. సీనియర్ రిసోర్స్‌పర్సన్ డి.శ్రీవల్లి విద్యార్థులకు 'ఓం నినాధంతో యోగా క్లాసులు' చెప్పడం, మనతెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తు ఉదాహరణగా అచ్చులమాల సంపూర్ణ రామాయణంపై శిక్షణ ఇచ్చారు. బివిఎస్.లక్ష్మి విద్యార్థుల చేత నీతికథలు చెప్పించుట జరిగింది. విద్యార్థులకు మధ్యలో కొంత సమయాన్ని విరామము కలిగించి స్నాక్స్ పంచారు. అనంతరం రిసోర్స్ పర్సన్ పి.శంకర్ డ్రాయింగ్ టీచర్ విద్యార్థులకు అనేక రీతుల్లో డ్రాయింగ్‌పై శిక్షణను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు, ఎండీ ఎ.అస్లాంపాషా పాల్గొన్నారు.

పట్ట పగలే చోరీ

ముదినేపల్లి : పట్టపగలే ఇద్దరు యువకులు చోరీకి పాల్పడిన సంఘటన గురువారం సాయంత్రం ముదినేపల్లిలో చోటుచేసుకుంది. బాధితురాలు రెడ్డి ఈశ్వరమ్మ వైఫ్ ఆఫ్ రెడ్డి రామకృష్ణ(లేటు) తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శ్రీహరిపురం శివారు స్తంభం చెరువుకు చెందిన రెడ్డి ఈశ్వరమ్మ స్థానిక బంటుమిల్లి రోడ్‌లో పూర్ణమ్మ థియేటర్ వద్ద బడ్డీ కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తుంది. సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో ఇద్దరు యువకులు బైకుపై వచ్చారు. ఒకరు బైక్‌పై ఉండగా, మరొకరు బండి కొట్లోకి వెళ్లి వాటర్ ప్యాకెట్లు కావాలని అడిగాడు. దీంతో ఈశ్వరమ్మ వెనుకకు తిరిగి ఫ్రిజ్‌లోని వాటర్ ప్యాకెట్లు తీస్తుండగా పక్కనే ఉన్న డబ్బులు సంచిని పట్టుకుని యువకులు బైక్‌పై పరారయ్యారు. ఈశ్వరమ్మ తిరిగి చూసేసరికి ఇద్దరు యువకులు నగదు సంచితో బైక్‌పై మాయమయ్యారు. దీంతో ఈశ్వరమ్మ లబోదిబోమంటూ జరిగిన చోరీ విషయం స్థానికులకు తెలిపింది. సంచి లో బ్యాంక్ పాస్ బుక్, రూ.2 వేలు నగదు ఉన్నట్లు ఈశ్వరమ్మ తెలిపింది.

సీతారామపురంలో ఆటో బోల్తా

ఎనిమిది మందికి స్వల్ప గాయాలు

ఉంగుటూరు : నారాయణపురం-భీమవరం ఆర్ అండ్ బి రహదారిలో ఉంగుటూరు మండలం శివారు సీతారాంపురం-గుణపర్రు, పందికోడు మురుగు కాలువ బ్రిడ్జి సమీపంలో గురువారం ఆటో తిరగబడింది. ఆటోలో 8 మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. ఆకివీడుకు చెందిన పలువురు భక్తులు ద్వారకాతిరుమల వెళ్లారు. తిరిగి ప్రయాణంలో వస్తుండగా పందికోడు వంతెన దగ్గర ఇటీవల నిర్మించిన రహదారి మార్జిన్ కుంగిపోవడంతో ఎత్తు పల్లం కారణంగా ఆటో అదుపుతప్పి పల్టీలు కొట్టిందని స్థానికులు చెప్పున్నారు. గాయపడిన వారు ఇతర వాహనంలో ఆకివీడు ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లిపోయారు.

In The Court Of The Principal Civil Judge (Junior Division) Tanuku
O.S.No. 227/2017

Between:
Plaintiff: Bollam Maha lakshmi
Defendant: Bollam Srinu
వాది తరపున చేసిన ప్రకటన

వాది:
బొల్లం మహాలక్ష్మి,
D/o. తాతారావు, స్త్రీ, 33 సం॥లు, D.No: 2-59/1,
బండా పట్టాభిగారివీధి, వేల్పూరు గ్రామం,
తణుకు మండలం,

పై నెంబరు దావా గ్రంధములో శ్రీ కోర్టు వారు ది.14-08-2019న ఇచ్చిన Exparty Decree ని Set a Side చేయమని కోరుచు ప్రతివాది పై కోర్టులో IA No. 1446/2019 పిటీషనును దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు Petition Allow చేస్తూ వాది అయిన మీకు రూ. 5,000/-లు ఖర్చులు చెల్లించమని ఆర్డరు వేసియున్నారు. శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం ఖర్చులు చెల్లించుటకు మీ తరపున అడ్వకేట్ గారిని సంప్రదించగా, ఆయన మీ తరపున No Instructions చెప్పినందున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు నోటీసు పంపించిననూ మీకు అమలు కానందున, ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులలోగా మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ తాలుకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసిందిగాను అట్లు కాని యెడల కోర్టు వారు పై పరోక్షమున తీర్మానించుదురని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

M. Prakasam,
M. Prameela,
Tanuku Advocates,
Dt: 30-04-2025 Tanuku

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 46/2022

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru.
Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy **...Disputant**
And
Smt. Chedella Anusha & others **...Opponents**
Opponent No.1:
Smt. Chedella Anusha,
W/o. Ramesh, Hindu, Female, Aged 33 Years.
D.No. 26-5-25, Kummala Street, Balusumudi, Bhimavaram, W.G.Dist.
Opponent No.4:
Smt. Talluri Suni Christiana,
W/o. G. Pumababu, Christian, Female, Aged 33 Years. Junior Assistant, Z.P. High School, Polamuru, Penumantra (M), W.G.Dist.

పైన ఉదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటీ బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.

కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P.Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,

(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 40/2022

Between:
M/s Usha Bala Chits(P) Ltd. N.R.Pet, Eluru.
Represented by its Forman/Manager
Sri P. Kalyana Chakravarthy **...Disputant**
And
Sri Satunuri Salmon Raju & others **...Opponents**
Opponent No.3:
Sri. Maragani Dhana Venkata Prasad,
S/o. Ratnala Rao, Hindu, Male, Aged 31 Years.
Second Grade Teacher, MPUP School, Asannagudem, Lingapalem (M), Eluru Dist.
Opponent No.4:
Sri. Kukuti Bhima Rao,
S/o. Prasada Rao, Hindu, Male, Aged 31 Years.
Second Grade Teacher, MPUP School, Asannagudem, Lingapalem (M), Eluru Dist.

పైన ఉదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ ఫండ్ కంపెనీవారు వారి చీటీ బాకీ రాబట్టుకొనే నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా గ్రంధములో పై అధారిటీ వారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు.

కావున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంధము **ది.27-05-2025వ సం॥రం తేదిన** వాయిదా ఉన్నందున మీరు ఆ రోజు అనగా **ది.27-05-2025వ సం॥రం తేదిన ఉదయం 11-00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ జిల్లా రిజిస్ట్రారు గారి కార్యాలయం ఏలూరు వారి ఎదుట మీరు గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ వాదనలు ఏమైన ఉన్నయెడల దాఖలు చేసుకొనగలరు. అట్లు మీరు హాజరు కాని యెడల పై నెంబరు దావా గ్రంధము మీ పరోక్షమున తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు:
For Usha Bala Chits (P) Ltd.
ఏలూరు **P. Kalyana Chakravarthy**
తేది:28-04-2025 Fore Man,

(డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన యివ్వడమైనది)